జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ **వార్త** తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ **వార్త** తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 17-8-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 428 పేజీలు: 4 వెల : రూ.7


# బదిలీ.. రగడ

- **కేజీబీవీ పొందూరు ప్రిన్సిపాల్ బదిలీపై విమర్శలు, ప్రతివిమర్శలు**
- **ఎమ్మెల్యే కూన పాత్రపై నిలదీస్తున్న వైసీపీ, దళిత సంఘాలు**
- **అసత్య ఆరోపణలంటూ టీడీపీ ఆమదాలవలస నియోజకవర్గ మహిళా నేతలు**

**శ్రీకాకుళం, ఆగస్టు 16 (వార్త):** పొందూరు కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయ ప్రత్యేకాధికారిణి ఆర్.సౌమ్య బదిలీ రచ్చరచ్చ అయింది. అక్రమంగా బదిలీ చేశారంటూ ఆమెకు మద్దతుగా కొన్ని ఉపాధ్యాయ, దళిత సంఘాలు సమగ్ర శిక్ష భవనం ముందు ధర్నా కూడా చేశాయి. ధర్నాలో పాల్గొన్న సౌమ్య కూడా ఆమదాలవలస ఎమ్మెల్యే తనను ఇబ్బందులకు గురిచేశారంటూ కన్నీరుమున్నీరయ్యారు. దళిత కులానికి చెందిన దానిని కాబట్టి ఇదంతా చేస్తున్నారని వాపోయారు. ఆమెకు వ్యతిరేకంగా సాక్ష్యాల సేకరణకు కేజీబీవీలో ఎమ్మెల్యే పీఏ మనుషలమంటూ కొందరు అక్కడ పనిచేస్తున్న వారి నుంచి సంతకాలు కూడా సేకరించినట్టు కొందరు సిబ్బంది చెబుతున్నారు. ఆర్‌జేసీ సైతం పొందూరు కేజీబీవీకి వెళ్లి అక్కడేం జరుగుతుందన్న దానిపై సమావేశం ఏర్పాటు చేసి వివరాలు సేకరించారు. నిప్పుకు గాలి తోడైనట్టు



వైసీపీ నేతలతో పాటు దళిత సంఘాలు ఆమెకు మద్దతుగా నిలిచారు. దీంతో ఆమదాలవలస నియోజకవర్గ టీడీపీ మహిళలు ఎమ్మెల్యే కూనకు మద్దతుగా ఆమదాలవలసలో సమావేశం ఏర్పాటు చేసి, సౌమ్య తీరును ఖండించారు. ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదంటూ మండిపడ్డారు. ప్రస్తుతం ఎమ్మెల్యే కూన రవికుమార్ విదేశీ పర్యటనలో ఉన్నారు. ఆయన లేని సమయంలో ఈ రగడ జరగడంతో తలోమాట మాట్లాడుకుంటున్నారు. ఎమ్మెల్యే కూన వచ్చిన తర్వాతే దీనిపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు. పొందూరు కేజీబీవీలో ప్రిన్సిపాల్, సిబ్బంది మధ్య సఖ్యత ఉన్నట్టు కనిపించడం లేదు. ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. అవి సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ అవుతోంది.

## అక్రమ బదిలీ నిలిపి వేయండి

- **దళిత సంఘాల నాయకులు**

**శ్రీకాకుళం:** పొందూరు కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయ ప్రత్యేకాధికారిణి ఆర్.సౌమ్య అక్రమ బదిలీ నిలిపివేయాలని జిల్లా దళిత సంఘాల జేఏసీ నాయకుడు బి.ప్రభాకర్ డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. శ్రీకాకుళం నగరంలోని ఇల్లీసుపురం అంబేడ్కర్ విజ్ఞాన మందిరంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రోద్బలంతో సౌమ్యను సమగ్రశిక్షా ఏపీసీ శశిభూషణ్ పొందూరు నుంచి వేరే ప్రాంతానికి బదిలీ చేయడం తగదన్నారు. ఆమెపై కూన రవికుమార్, అతని అనుచరులు చేస్తున్న ఆరోపణలు ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా దళిత సంఘాల ఐకాస నాయకులు డి.గణేష్, కె.గోవింద, టి.రమణ తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే కూనపై అసత్య ఆరోపణలు తగదు

- **ఆమదాలవలస మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తమ్మినేని గీతాసాగర్**

**ఆమదాలవలస:** ఎమ్మెల్యే కూన రవికుమార్‌పై పొందూరు కేజీబీవీ ప్రత్యేకాధికారిణి ఆర్.సౌమ్య చేసిన ఆరోపణల్లో నిజం లేదని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, టీడీపీ నాయకురాలు తమ్మినేని గీతా సాగర్ అన్నారు. శనివారం ఆమదాలవలస టీడీపీ కార్యాలయంలో మాట్లాడారు. విధులకు గైర్హాజరు అవుతుండటంతోపాటు విద్యార్థులను ఇబ్బంది పెడుతుండటంతో బదిలీ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ ఆ మహిళకు మద్దతుగా మాట్లాడటం సరికాదన్నారు. ఆర్.సౌమ్య నిరాధారమైన, అసత్యమైన హేయమైన, ఆరోపణలను చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేపై బురద జల్లుతే సహించబోమని మండిపడ్డారు. మీరు చేస్తున్నది ఉద్యోగమా లేక రాజకీయమా అని నిలదీశారు. రాజకీయం చేయాలంటే ఉద్యోగాన్ని రిజైన్ చేసి రావాలన్నారు. సౌమ్య అక్రమాలకు పాల్పడితే చూస్తూ



ఊరుకోవాలా అని ప్రశ్నించారు. ఇకపై అబద్ధపు వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో పట్టణ అధ్యక్షురాలు బోయిన సునీత, మహిళా అధ్యక్షురాలు ఎన్ని శ్రీదేవి, ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బోనాల అప్పారావు, తోట రాము, నవీరి చిన్నారావు, డైరెక్టర్ బొత్స అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ గౌతు లచ్చన్న పోరాటం.. భావితరాలకు ఆదర్శం

- **బీసీలకు రిజర్వేషన్ రావడానికి లచ్చన్నది కీలకపాత్ర**
- **జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**
- **ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి**



**శ్రీకాకుళం, ఆగస్టు16(వార్త):** సర్దార్ గౌతు లచ్చన్న పోరాటాలు భావితరాలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి సందర్భంగా శనివారం డే అండ్ నైట్ కూడలి వద్ద గల ఆయన విగ్రహానికి స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్, మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజిలతో కలసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ గౌతు లచ్చన్న జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వ వేడుకలుగా గుర్తించి ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. స్వాతంత్ర్యోద్యమ సమయంలో మహాత్మా గాంధీ ఏవిధంగా ఉద్యమం చేశారో, శ్రీకాకుళం జిల్లాలోనూ లచ్చన్న అదేవిధంగా ఉద్యమాన్ని కొనసాగించారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒక బీసీ వర్గం కోసం మన పార్లమెంట్, అసెంబ్లీ దృష్టికి తీసుకువెళ్లిన తర్వాత సుప్రీంకోర్టు వరకు కూడా వెళ్లిందన్నారు. అప్పటి నుంచి బీసీ వర్గానికి రిజర్వేషన్ రావడంలో సర్దార్ గౌతు లచ్చన్న కీలకపాత్ర పోషించినట్లు వివరించారు. ఇచ్ఛాపురం నుండి చెన్నై వరకు పాదయాత్ర చేసినట్లు గుర్తు చేశారు. ఇలాంటి గొప్ప నాయకులు జిల్లాలో పుట్టడం జిల్లాకే గర్వకారణమని తెలిపారు. మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజి మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రత్యేకంగా ముఖ్యమంత్రి, మంత్రివర్గ సభ్యులు మంత్రివర్గంలోని చర్చించి ఇది రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలోని జరగాలని, ప్రతి సంవత్సరం జరగాలనే ఉద్దేశం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఇచ్ఛాపురం నుండి ఉమ్మడి మద్రాసు వరకు 5 వేల మందితో పాదయాత్ర చేసినట్లు చెప్పారు. సర్దార్ గౌతు లచ్చన్నకు రాజగోపాలాచారితో ఉన్న అనుబంధాన్ని ఆయన వివరించారు. నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న ఎన్నో పోరాటాలు చేశారన్నారు. స్వాతంత్ర్య ఫలాలు బడుగు బలహీన వర్గాలకు చేరాలనే ఆశయమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరము నడుచుకోవాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్లు కోసం ఎంతో కృషి చేసినట్లు వివరించారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు, ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసినటువంటి పోరాట యోధుడన్నారు. ఈ రోజు శ్రీకాకుళానికి దేశవ్యాప్తంగా పేరుంది అంటే అది సర్దార్ గౌతు లచ్చన్న కారణమన్నారు. సర్దార్ అనే బిరుదు దేశంలో ఇద్దరికే వచ్చిందని అందులో సర్దార్ వల్లభాయ్ పటేల్, రెండవది సర్దార్ గౌతు లచ్చన్నకు మాత్రమేనని తెలిపారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ పైడిశెట్టి జయంతి సర్దార్ గౌతు లచ్చన్న చేసిన పోరాలు, నేటి తరం ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. చౌదరి బాబ్జీ, రమణమాదిగ, తదితరులు మాట్లాడారు. నివాళులు అర్పించిన వారిలో అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, ఆర్డీవో కె. సాయి ప్రత్యూష, మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజి, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు పైడిశెట్టి జయంతి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి అనూరాధ, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

**శ్రీకాకుళం, ఆగస్టు 16 (వార్త):** సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జరగనున్న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవిబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17వ తేదీ నుండి 24వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించవచ్చన్నారు. అర్హత గల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు సంబంధిత మండల విద్యాశాఖ అధికారుల ద్వారా దరఖాస్తులు సమర్పించాలని, జిల్లాలోని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు తమ దరఖాస్తులను సంబంధిత ఉపవిద్యాశాఖ అధికారులకు సమర్పించాలన్నారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నేరుగా దరఖాస్తులు స్వీకరించబడవన్నారు. మరిన్ని వివరాలకు 9492423420 నంబరుకు సంప్రదించాలన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## శ్రీముఖలింగంలో ఘనంగా గో పూజలు

**జలుమూరు, ఆగస్టు 16 (వార్త):** శ్రీముఖలింగంలో ఉన్న శ్రీ రాధా గోవింద స్వామి ఆలయంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా గోపూజోత్సవం నిర్వహించారు. శనివా రం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఈ కార్యక్రమాలను చేపట్టామని ఆలయ నిర్వాహకులు నవీన్ దాస్ పాడి తెలియజేశారు. వినాయక పూజ, కలశారాధన చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ తమ్మనవారి సతీష్‌కుమార్, ఎంపీటీసీ కర్నోల హరిప్రసాద్, ఏఎంసీ చైర్మన్ బలరాం పాల్గొన్నారు.



# నామకరణం తప్పెవరిది..!

### - పప్పులో కాలేసిన అధికార గణం

ఎంతో ఘనంగా ..ఉత్సాహంగా సిక్కోలు 75వ ఆవిర్భావ దినోత్సవాలు నిర్వహించామని జబ్బలు చరుచుకుంటున్న అధికార గణం.. ఆ ఉత్సవాలకు నామకరణంలో మాత్రం పప్పులో కాలేసింది. ఆంగ్లంలో ప్లాటినం జూబ్లీ ఉత్సవాలని పేర్కొన్న అధికార పండిత గణం.. తేట తెలుగులో మాత్రం వజ్రోత్సవాలు అని పేర్కొనడం ఘోర తప్పిదం. 60 సంవత్సరాలు పూర్తయితే వజ్రోత్సవం .. అనగా డైమండ్ జూబ్లీ. కానీ సిక్కోలు జిల్లా 75 వసంతాలు పూర్తి చేసుకుంది. మరీ వజ్రోత్సవాలుగా ఎలా నామకరణం చేశారో అధికార పండితులకే తెలియాలి.. ప్లాటినం జూబ్లీకి తెలుగీకరణం చేయలేక ..అలా పేర్కొనారేమో వారికే తెలియాలి.

– శ్రీకాకుళం




# కరుణించిన వరుణుడు..అన్నదాతల్లో ఆనందోత్సాహాలు

**వీరఘట్టం, ఆగస్టు 16(వార్త):** వరుణుడు కరుణించడంతో అన్నదాతల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. దమ్ములు చకచకా జరిగిపోయి ఉబాలు ఊపందుకున్నాయి. దీంతో రైతన్నలు పొలం పనుల్లో బిజీ బిజీ అయిపోయారు వీరఘట్టం మండలంలో 16,500 ఎకరాల్లో వరి పంట సాగు చేయాల్సి ఉంది. అయితే ఇందులో ఇప్పటికే సుమారు 2500 ఎకరాల్లో ఎద పంటను వేసినట్లు రైతులు చెబుతున్నారు. ఈ ఏడాది ప్రభుత్వం రైతులకి అవసరమయ్యే ఎరువులు కూడా సకాలంలో సరఫరా చేయడంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంతవరకు సాగునీరు సరిపడినంతగా రాకపోవడంతో శివారు గ్రామాలైన గడగమ్మ, కొట్టుగుమ్మడ, పీవీఆర్ పురం, బిటివాడ, చేబియ్యంవలస, డెప్పివలస తదితర గ్రామాల్లో చాలా వరకు ఉబాలు జరగలేదు. ఈ వర్షాల పుణ్యమా అంటూ ఊపందు కున్నాయి. ప్రతి ఏడాది అన్నదాతలు సాగునీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇకపై నిరంతరం వ్యవసాయానికి సాగునీరు అందించేలా ఇటు అధికారులు, అటు ప్రజా ప్రతినిధులు కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకొని, గట్టి చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు



# ఉచిత బస్సు ప్రయాణంపై మహిళల హర్షం





**జి.సిగడాం, ఆగస్టు 16(వార్త):** ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు ఆనందంగా ఉన్నారని టీడీపీ మండల అధ్యక్షుడు కుమరావు రవికుమార్, జి.సిగడాం పీఏసీఎస్ చైర్మన్ బెవర జగన్నాథరావు అన్నారు. శనివారం వారు జి.సిగడాంలో విలేఖరులతో మాట్లాడారు. కూటమి ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఒక్కొక్కటి నెరవేరుస్తోందన్నారు. తాజాగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిందన్నారు.

**సరుబుజ్జిలి, ఆగస్టు 16(వార్త):** ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు ఆనందంగా ఉన్నారని టీడీపీ మండల సీనియర్ నాయకుడు కొర్ను సూర్యనారాయణరావు అన్నారు. శనివారం ఆయన సరుబుజ్జిలిలో విలేఖరులతో మాట్లాడారు. కూటమి ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఒక్కొక్కటి నెరవేరుస్తోందన్నారు. తాజాగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిందన్నారు. ఇప్పటికే మహిళలకు తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసినట్లు చెప్పారు.

**నందిగాం, ఆగస్టు 16(వార్త):** కాపు తెంబూరు గ్రామంలో స్త్రీ శక్తి టికెట్స్ టిడిపి నాయకుడు కొల్లి. హరిబాబు మహిళలకు ఇవ్వగా వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వమని, ఇచ్చిన హామీలన్నీ



నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# అభివృద్ధి పనులు వేగవంతం చేయండి




**సారవకోట, ఆగస్టు 16 (వార్త):** సారవకోట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వ సభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులతో మండలంలోని సమస్యలపై చర్చించి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ, ఎంపీడీవో, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్లు ,అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం

**మందస, ఆగస్టు 16(వార్త):** ప్రతిభ చూపిన విద్యార్థులను అంబుగాం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. 2024-25లో 10వ తరగతిలో మజ్జి జయవర్ధన్, గుజ్జల రూప, బచ్చల ప్రవళిక ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. వీరికి షీల్డ్ తో పాటు రూ.5,016లు, రూ.2,516లు అంబుగాం గ్రామానికి చెందిన మజ్జి సదానందం జ్ఞాపకార్థం ఉపాధ్యాయుడు మజ్జి శివకేశ్వరరావు సమకూర్చగా, మండల విద్యాశాఖాధికారి ఎం.లక్ష్మణరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంబోడి సీతమ్మ బహుకరించారు. ఇకపై ప్రతీ సంవత్సరం అందిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాహుకారి కోదండరాం, మాలతీ, రమేష్, ప్రమీల, పెద్దింటి భాస్కరరావు, కొల్లి ధనరాజు, గ్రామ సర్పంచ్ ప్రతినిధి తిరునగరి సవరయ్య, మాజీ ఎంపీటీసీ చౌదరి మురళీకృష్ణ, మాజీ ఎంఈఓ మజ్జి బాబూరావు, సర్ప జీవనరావు, మజ్జ శివకేశ్వర తదితరులు పాల్గొన్నారు.

## సొండిపూడిలో టాపర్లకు రూ.70వేల బహుమానం



**మందస, ఆగస్టు 16(వార్త):** సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు రూ.70వేలను గ్రామస్థులు బహుకరించారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు 26మంది విద్యార్థులు రాయగా, 11మంది గణితంలో 100కి 100 సాధించగా, సైన్స్‌లో 100కి 100 ముగ్గురు, సోషల్, తెలుగులో 100కి 100 ఒక్కొక్కరు సాధించారు. ఐదుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపిక య్యారు. ఇద్దరికి ఎన్ఎంఎంఎస్ వచ్చింది. వీరిని అభినందిస్తూ గ్రామస్తులు ఆ మొత్తాన్ని బహుమతిగా అందజేశారు.

## ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెంకటరావు



**వీరఘట్టం, ఆగస్టు 16(వార్త):** ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం కు చెందిన అన్ను వెంకట రావును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారికి అండగా ఉంటామన్నారు. ఆయనను ఉపాధ్యా యులు ప్రత్యేకంగా అభినందించారు.

## జలుమూరులో భారీ వర్షం



**జలుమూరు, ఆగస్టు 16 (వార్త):** జలుమూరు మండలంలోని పలు గ్రామా ల్లో భారీ వర్షం కురిసింది. తిమడాంలో రోడ్లు జలమ యమయ్యాయి. వాహనదా రులు, పాదచారులు ఇబ్బంది పడ్డారు. ఎండిన వరి నారుమళ్లకు, ఎదకు ఈ వర్షం ఉపయోగపడుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## మొక్కలు నాటిన ఎంపీటీసీ కంచి బెహరా

**మందస, ఆగస్టు 16(వార్త):** మందస మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మందస ఎంపీటీసీ సభ్యుడు కంచి బెహరా శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను పెంచి పెద్ద చేసినప్పుడే సార్థకత చేకూరుతుందన్నారు. హరిత మందసగా తీర్చిదిద్దడానికి ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత కాలుష్య సమాజానికి మొక్కలు ఎంతో మేలు చేస్తాయని హితవు పలికారు.





## గో దాణాకు జీడీ కార్మికుల విరాళం

**పలాస, ఆగస్టు 16(వార్త):** పలాస పారిశ్రామికవాడలో గల తాళాసు శ్రీనివాసరావు జీడి ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులు తమ వేతనములో కొంత భాగము పొదుపు చేసి, కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని, శ్రీసత్యసాయి విద్యావిహార్ రామకృష్ణపురంలోని గోకులములో గల గోవులకు గో దాణా నిమిత్తం రూ.54,000 ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావుకి శనివారం అందజేశారు. కార్యక్రమంలో జీడి పరిశ్రమల యజమాని తాళాసు శ్రీనివాస్, కార్మికుల బాల, పార్వతమ్మ, ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా జైనవలస గ్రామ రహదారి



**జలుమూరు, ఆగస్టు 16 (వార్త):** జలుమూరు మండలం జైనవలస గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా తయారైంది. వర్షం పడితే జైనవలస గిరిజన గ్రామానికి వెళ్లాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు వాహనదారులు వాపోతున్నారు. రోడ్డులో రాళ్లు తేలుతూ వర్షానికి గోతులు ఏర్పడుతున్నాయి. వాహనదారులకు, బాటసారులకు బురదలో జారిపడతామేమోనని భయపడుతున్నారు. సంబంధిత అధికారులు చొరవ చూపించి రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు.



## సీనియర్ ఏజెంట్ తిరుపతిరావు మృతి

**ఇచ్ఛాపురం, ఆగస్టు 16(వార్త):** దాసన్నపేటకి చెందిన సీనియర్ ఏజెంట్ కాపాల తిరుపతిరావు అనారోగ్యంతో బెంగళూరులో మృతి చెందారు. శనివారం ఇచ్ఛాపురంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. తిరుపతిరావు మృతి తో విషాదచాయలు అలముకున్నాయి.

## సెల్యూట్ ది సైలెంట్ స్టార్స్ కి సన్మానం




**ఇచ్ఛాపురం, ఆగస్టు 16(వార్త):** జేసీఐ ఇచ్ఛాపురం ఆధ్వర్యంలో సెల్యూట్ ది సైలెంట్ స్టార్స్ కార్యక్రమం టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్‌లో ప్రెసిడెంట్ కాళ్ళ జైదేవ్ నాయకత్వంలో శనివారం నిర్వహించారు. టౌన్ ఎస్ఐ ముకుందరావు, రూరల్ ఎస్ఐ శ్రీనివాస్, పోలీసు సిబ్బందిని, మైత్రి పోలీస్ సోమేశ్‌ని సత్కరించారు. కార్యక్రమంలో జోన్ డైరెక్టర్ (మేనేజ్మెంట్) ఈశ్వర్, సెక్రటరీ డా.మోహన్ వెంకటేశ్, జోన్ ఆఫీసర్లు శణ్ముఖ్, స్వరూప్, సభ్యులు వెచ్చ రాము, దిల్లేష్, సంతోష్, మల్లేశ్వర రావు పాల్గొన్నారు.

## మాజీ వైస్ ఎంపీపీ దాలయ్య రెడ్డి మృతి

**ఇచ్ఛాపురం, ఆగస్టు 16(వార్త):** ఇచ్ఛాపురం మాజీ వైస్ ఎంపీపీ, సీనియర్ తెలుగుదేశం నాయకులు లొద్దపుట్టికి చెందిన పరపటి దాలయ్య రెడ్డి అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీ రావు, మండల అధ్యక్షుడు లోపింటి పద్మనాభం, పీఏసీఎస్ అధ్యక్షుడు పేదిని బాబ్జి, దక్కత కామేశ్వర రావు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.



## పోటెత్తిన ఒట్టిగెడ్డ



**వీరఘట్టం, ఆగస్టు 16(వార్త):** ఇటీవల కురుస్తున్న వర్షాలకు వీరఘట్టంలోని ఒట్టిగెడ్డ పోటెత్తింది. శుక్రవారం నుంచి గెడ్డలో నీటి ప్రవాహం ఎక్కువ అవ్వడంతో అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. ఆంధ్రతో పాటు ఒడిశాలో కూడా వర్షాలు విరివిగా కురుస్తుండడంతో నిన్నటి వరకు సాధారణ స్థాయిలో ఉన్న ఒట్టిగెడ్డ నేడు జల ప్రవాహంతో కళకళలాడుతోంది. దీంతో ప్రజలందరూ చూసేందుకు తరలి వస్తున్నారు. అయితే గతంలో ఎంతో విస్తీర్ణంగా ఉన్న ఒటిగెడ్డ నేడు ఆక్రమ ణలతో కుదించుకుపోవడంతో నీరు ప్రవహించేందుకు వీలులేక గ్రామంలోకి వస్తుందేమో అని ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఆక్రమణలు తొలగిస్తే సమస్య పరిష్కారమవుతుందని వారు భావిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు కలుగజేసుకొని ఒట్టిగెడ్డలో ఉన్న ఆక్రమణలను తొలగించాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**పలాస, ఆగస్టు 16(వార్త):**చేతవెన్న ముద్ద చెంగల్వ పూదండ, బంగారు మొలతాడు పట్టుదట్టి, సందెతా వీధులు సరి మువ్వ గజ్జెలు, చిన్ని కృష్ణ నిను చేరి కొలుతూ.. అంటూ శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా పలాస–కాశీబుగ్గ జంట పట్టణాలు, రామకృష్ణాపురంలోని శ్రీ సత్య విద్యా విహార్‌లో నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రముఖ వ్యాపారవేత్త కేవీ గోపాల్, ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ఉపాధ్యక్షులు తాళాసు శ్రీనివాస్, కేవీ రామకృష్ణ, ప్రిన్సిపాల్ ప్రీతిచౌదరి, ఉపాధ్యాయులు అనుదీప్, సూర్యతేజ, దాలేటి, లావణ్యకృష్ణ, వార్డెన్స్ మౌనికా చంద్రశేఖర్, అనిత, విద్యార్థినీ..విద్యార్థులు పాల్గొన్నారు.



**'వివేకానంద విద్యానికేతన్'లో ..**

**మందస, ఆగస్టు 16(వార్త):** మందసలోని వివేకానంద విద్యానికేతన్ స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి ఘనంగా జరిగాయి. ప్రిన్సిపల్ బోర ఉమాపతి ఆధ్వర్యంలో విద్యార్థులు సంస్కృతి, సంప్రదాయబద్దంగా జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. శ్రీకృష్ణ, గోపికల వేషధారణలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలకు చూపరులు ముగ్ధులయ్యారు. అనంతరం ఉట్టి సంబరం నిర్వహించారు. ఉల్లాసంగా, ఉత్సాహంగా చిన్నారులు ఉట్టిని కొట్టడానికి చేసిన ప్రయత్నాలు ఆనందింపజేశాయి. విజేతలకు బహుమతులు పంచిపెట్టారు. కార్యక్రమంలో పైల కోటేశ్వరరావు, బి.కామేశ్వరరావు, హరీష్, రామ్మోహన్, శ్రావణి, త్రివేణి, కవిత, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**నందిగామ, ఆగస్టు 16(వార్త):** పెద్ద తామరాపల్లి, దేవుపురం, పోతులూరు తదితర గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు శనివారం వేడుకగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో గోపూజ, సస్తాంగా కార్యక్రమం చేపట్టి పెద్ద సంఖ్యలో అన్నదానం చేపట్టారు.



**బాలబ్రహ్మానంద సరస్వతీ ఆశ్రమంలో ..**

**ఇచ్ఛాపురం, ఆగస్టు 16(వార్త):** రత్తకన్న 18వ వార్డు పరిధిలో గల బాలబ్రహ్మానంద సరస్వతి ఆశ్రమం వారాహి పీఠంలో పీఠాధిపతి బాలబ్రహ్మానంద సరస్వతీ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి పురస్కరించుకొని కృష్ణునికి సహస్ర నామ పూజలు నిర్వహించారు. భగవద్గీత పారాయణం జరిపించారు. కార్యక్రమంలో పురుషోత్తపురం మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ సాడి కుమారస్వామి రెడ్డి పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. భక్తులు పాల్గొన్నారు.





## చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

**నందిగాం, ఆగస్టు 16(వార్త):** విధి నిర్వహణలో చేసిన సేవలు గుర్తింపునిస్తా యని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బాలక శంకరరావు అన్నారు. కర్లపూడి పంచాయతీ పోతులూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు బదిలీ కావడంతో ఆయనను గ్రామస్తులు పాఠశాల ఆవరణలో శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు సర్పంచ్ తిమిరా రాజు, మాజీ సర్పంచ్ నరసింహులు రాజును దుశ్సాలువాతో సత్కరించారు. ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న జయంతి





**పలాస, ఆగస్టు 16(వార్త):** సర్దార్ గౌతు లచ్చన్న భావి తరాలకు స్ఫూర్తి అని కాశీబుగ్గ డి.ఎస్.పి వి.వెంకటఅప్పారావు అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకల్లో శనివారం ఆయన పాల్గొని మాట్లాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ పేరును సార్ధకం చేసుకున్న ఏకైక వ్యక్తి లచ్చన్న అని కొనియాడారు. అంతటి మహోన్నత వ్యక్తి మన జిల్లా వాసుడు కావడం జిల్లా వాసుల అదృష్టమన్నారు. కిష్టిపురములో శ్రీశయన సాధికారిక కమిటీ మెంబర్ కృష్ణంరాజు ఆధ్వర్యంలో లచ్చన్నకు డీఎస్పీ పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాశీ బుగ్గ సీఐ పి.సూర్యనారాయణ, కృష్ణంరాజు, శ్రీహర్ష, విజయ్, తులసీరావు, బాబూరావు, నాగరాజు, నారాయణ, ఢిల్లీ, సాయి షణ్ముఖరావు, శ్రీను, ప్రసాదు, ఎదల నాయకరావు, గంగారావు, యాదగిరి, కృష్ణారావు, ఆనందరావు, సుధ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు డా.సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు శనివారం ఉదయం పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలోని లచ్చన్న విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. లచ్చన్న విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు మాట్లాడుతూ లచ్చన్న జీవితాంతం వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, రైతుల సంక్షేమం, కార్మికుల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు మాట్లాడుతూ లచ్చన్న త్యాగాలు నేటి తరానికి ఆదర్శం అన్నారు. లొడగల కామేష్ యాదవ్ మాట్లాడుతూ లచ్చన్న చూపిన మార్గంలో నడిస్తే సమానత్వ సమాజం సాధ్యమవుతుందన్నారు. అంతటి ఖ్యాతిని పలాస జూనియర్ కళాశాల లెక్చరర్, మధుర చరిత్రకారుడు కె.మధుబాబు స్వర్గీయ లచ్చన్న జీవిత చరిత్రను వివరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వంకల కూర్మారావు, గాలి కృష్ణారావు, టంకాల రవిశంకర్ గుప్తా, సప్ప నవీన్, గురిటి సూర్యనారాయణ, ఎమ్, నరేంద్ర (చిన్ని), అంబటి కృష్ణమూర్తి, తెలుగుదేశం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి కార్యక్రమాలను శనివారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు, కమిషనర్ నడిపేన రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. లచ్చన్న చిత్రపటానికి పూలమాలను వేసి వారి పోరాట పటిమను స్మరించుకొని నివాళులర్పించారు. మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మందస, ఆగస్టు 16(వార్త):** స్వాతంత్ర్య సిద్ధికి సమరం చేసిన పోరాటయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న అని పలువురు వక్తలు అన్నారు. బాలిగాం–హరిపురం జంక్షన్, మందసలో గల గౌతు లచ్చన్న విగ్రహాల వద్ద ఆయన జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లచ్చన్న అణగారిన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన సామజిక విప్లవకారుడు అన్నారు. శ్రీకాకుళం నుంచి మద్రాసు ప్రాంతం కన్యాకుమారి వరకు రైతుల పక్షాన పాదయాత్ర చేస్తూ ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన సర్దార్ గౌతు లచ్చన్న చూపిన మార్గం అనుసరణీయమన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, గౌతు కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

**మందస, ఆగస్టు 16(వార్త):** మందస మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో టెక్కలి డివిజనల్ పంచాయతీ అధికారి ఇప్పిలి వెంకటరమణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అల్లువాడ తిరుమలకుమార్, పరిపాలనాధికారి బూరగాన ఋషేశ్వరరావు, జేఏ హనుమంతు సురేష్, మండల పరిషత్ సిబ్బంది, వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.









## భక్తి, శ్రద్ధలతో శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్ట

**మందస, ఆగస్టు 16(వార్త):** మందసలోని శ్రీరాజగోపాలస్వామి ఆలయంలో శ్రీకృష్ణుని విగ్రహావిష్కరణ భక్తి, శ్రద్ధలతో జరిగింది. ఈ విగ్రహాన్ని అగ్ని గంగా మోణంగి మధుబాబు, మురళీఆచారి అందజేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి కావడంతో భక్తులు పెద్ద ఎత్తున విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అర్చకుడు నిర్మలాపాణిగ్రాహితో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన అర్చకులు సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. అనంతరం ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరిపారు.

## పూండి రైల్వే స్టేషన్‌లో ..
## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**పలాస, ఆగస్టు 16(వార్త):** పూండి రైల్వేస్టేషన్ స్టేషన్ నందు గుర్తుతెలియని వ్యక్తి రైలు ప్రమాదానికి గురయ్యాడని పలాస జీఆర్పీ పోలీసులు తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 30 సంవత్సరాలు ఉంటుందని, పింక్ కలర్ టీ షర్టు, సిమెంట్ కలర్ షాట్ ధరించి ఉన్నాడని, మృతుని వివరాలు తెలిసిన యెడల పలాస జీఆర్పీఎస్ ఎస్ఐ ఎ.కోటేశ్వరరావుకి 9440627567 సమాచారం అందజేయాలని కోరారు. ఆ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## టి.బరంపురంలో
## వైభవంగా ఆధ్యాత్మిక కార్యక్రమం



**ఇచ్ఛాపురం, ఆగస్టు 16(వార్త):** టి.బరంపురం దళిత వాడ దండాసి వీధిలో తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమంలో భాగంగా ఉదయం స్వామి చిత్రపటం దగ్గర ప్రముఖ సంగీత కళాకారులు తిప్పన ధనుంజయ రెడ్డి, చలపరాయి వినోద్‌కుమార్, కర్రి లింగరాజు, దక్కత వాసు, ఎంపాడ ఉమాపతి తదితరులు భజన చేపట్టారు. స్వామి వారి కీర్తనలతో భక్తులు ఆలపించారు. స్వామి వారి ప్రవచనాలు పాక తులసిదాస్, రాంప్రసాద్, జయకృష్ణ, వెంకటరమణ, శ్రీను తదితరులు ఉపదేశించారు. అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో కొయ్య జగన్నాథం, ఎదురు కేదారి, దుపనా లింగయ్య, దుపానా నారాయణ, దళితవాడ ప్రజలు పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ మండల కమిటీలు ఇవే



**ఇచ్ఛాపురం, ఆగస్టు 16(వార్త):** ఇచ్ఛాపురం మండల తెలుగు దేశం పార్టీ అనుబంధ కమిటీలను నియామకం చేశారు. మండల తెలుగు యువత అధ్యక్షునిగా బోర యువరాజు, ఉపాధ్యక్షునిగా తిప్పన చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పైల హరీష్, కోశాధికారిగా నల్ల అనిల్ సాహు, కార్య నిర్వాహక కార్యదర్శులుగా దక్కత అశోక్ కుమార్ రెడ్డి, ఏదురు మోహన్, శ్రీకాంత్ మహంతి, కార్యదర్శులుగా దున్న రమేష్, దక్కత వాసును నియమించారు. తెలుగు మహిళా అధ్యక్షురాలిగా కూన అన్నపూర్ణ, ఉపాధ్యక్షురాలిగా దక్కత నాగమ్మ, ప్రధాన కార్యదర్శిగా అంబటి ఆరుద్ర, తెలుగు రైతు అధ్యక్షునిగా పిట్ట దివాకర్, ఉపాధ్యక్షునిగా బోర వాసు, ప్రధాన కార్యదర్శిగా దున్న జోగారావు, బీసీ సెల్ అధ్యక్షునిగా కోట రామారావు, ఉపాధ్యక్షునిగా దుక్క భీమారావు, ప్రధాన కార్యదర్శి గా సిరపు జోగారావు, ఐ టీడీపీ అధ్యక్షునిగా కంట్రేడ్ల నరేంద్ర రెడ్డి, ఉపాధ్యక్షునిగా అంబటి రాజారావు రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తిప్పన బాల, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నల్ల శ్రీను, ఉపాధ్యక్షునిగా బాడాన ఢిల్లీరావు, ప్రధాన కార్యదర్శిగా నందూరి శ్రీను, కోశాధికారిగా తలగాన మన్మధరావు, కార్యనిర్వాహక కార్యదర్శి గా సవరాసి డుమ్మమ్మ, మైనారిటీ సెల్ అధ్యక్షునిగా ప్రకాష్‌చంద్రనాయక్, ఉపాధ్యక్షునిగా కేట్టు బాలాదిత్య, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మి బెహరా, కళాకారుల విభాగం అధ్యక్షునిగా తరణి బేహేరా, ఉపాధ్యక్షునిగా ప్రతాప్ మండలో, ప్రధాన కార్యదర్శి గా జిబిని బేహేరాను నియమించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీ రావు, మండల టీడీపీ అధ్యక్షులు లోపింటి పద్మ నాభం, మండల టీడీపీ సెక్రటరీ దక్కత కామేశ్వర్రావు, దక్కత శ్రీను, సహదేవ, ఎం సూర్య నారాయణ, డి.సూర్యనారా యణ, దుర్యోధన, కాళ్లగోపి, ప్రకాష్, చంద్ర నాయక్, లోహిదాస్, పి.చంద్రశేఖర్, ఆసి మాధవ్, రంగాల ధర్మరవవు, దున్న కూర్మారావు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546